మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి

పెద్దగొట్టిముక్కులలో విషాదం

శివ్వంపేట, జూలై23 ప్రభాతవార్త:
శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్కుల గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై కౌలు రైతు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దగొట్టిముక్కుల గ్రామానికి చెందిన కుమ్మరి పెంటయ్య (35) ఒక వ్యక్తి పొలాన్ని కౌలుకు సాగు చేస్తున్నారు. రోజు లాగే ఆదివారం ఉదయం పొలంలో కలియ తిరిగేందుకు వెళ్లాడు. అయితే శనివారం రాత్రి విద్యుత్ వైరు తెగి పొలానికి ఉన్న ఫెన్సింగ్‌పై పడటంతో రైతు పెంటయ్య గమనించకుండా ఫెన్సింగ్ వైరును దాటే క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. చుట్టుప్రక్కల రైతులు గమనించి కుటుంబీకులకు తెలిపారు. మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. మృతుడి భార్య నాగమని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికాంత్‌రావు విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.

తూఫాన్ వాహనం బోల్తా.. ఏడుగురికి గాయాలు

అల్లాదుర్గం, జూలై 23 ప్రభాతవార్త:
అల్లాదుర్గం మండల పరిధిలోని చిల్వర్ గ్రామ సమీపంలో జాతీయ రహదారి క్లిప్ రోడ్డు ప్రక్కన పంట పొలాల్లోకి తుఫాన్ వాహనం దూసుకెళ్లి బోల్తా పడిన సంఘటనలో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం సాయంత్రం నారాయణఖేడ్ నుండి హైదరాబాద్ వెళ్తున్న తూఫాన్ వాహనం (ఏపీ25వీ6807) అతివేగంగా వచ్చి చిల్వర గ్రామ సమీపంలోని క్లిప్ రోడ్డు ప్రక్కన నేషనల్ హైవే బ్రిడ్జికి ఢీకొని అదేవిధంగా పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. హైదరాబాద్‌కు వెళ్తున్న ప్రయాణికులు ఆరుగులు, డ్రైవర్‌తో కలిసి ఏడుగురు తూఫాన్ వాహనంలో ఉన్నట్లు చిల్వర గ్రామస్థులు తెలిపారు. తూఫాన్ వాహనం బొల్తా పడిన విషయాన్ని చూసిన చుట్టుప్రక్కల వారు అక్కడికి చేరుకొని వారిని బయటకు తీసి నేషనల్ హైవే పెట్రోలింగ్ వాహనం ద్వారా జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో కొందరికి తీవ్ర గాయాలైనట్లు అల్లాదుర్గం పోలీసులు తెలిపారు. డ్రైవర్ రీగన్ అతివేగంగా నడపడం వల్లే ఈ ప్రమాదం సంభవించినట్లు చిల్వర గ్రామస్థులు తెలిపారు.

ఆలయం ముందు నుంచి ప్రవహిస్తున్న వరద నీరు(ఇన్‌సెట్‌లో పూజలందుకుంటున్న వనదుర్గా భవాని మాత)

తగ్గిన వరద ఉధృతి-తెరుచుకున్న ఆలయం

పాపన్నపేట, జూలై 23, ప్రభాతవార్త: గలగల మంటూ పారుతున్న సెలయేటి సవ్వడితో మంజీరా పరుగులిడంగా వనదుర్గమ్మ నమో నమః అని భక్తుల నామస్మరణల మధ్య ఏడుపాయల గుట్టలు మార్మోగాయి. ఆదివారం సెలవురోజు కావడంతోపాటు కురుస్తున్న వర్షాలు ఆగిపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పిల్లాపాపలతో ఆలయానికి చేరుకుని తలనీలాలు సమర్పించ మంజీరపాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి ఒడి బియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఇఓ సార శ్రీనివాస్ ఆలయ సిబ్బందితో కలిసి తగు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ విజయ్‌కుమార్ తన సిబ్బందితో ప్రత్యేక నిఘ ఏర్పాటు చేశారు.

స్వచ్ఛ గ్రామాలుగా ఏర్పాటు చేసుకోవాలి

చందంపేటలో సర్వేక్షన్ గ్రామీణ బృందం సభ్యుడు నరేష్ కుమార్

చిన్నశంకరంపేట, జూలై 23, ప్రభాతవార్త: గ్రామాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా గ్రామాధికారులు చర్యలు తీసుకోవాలని స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ బృందం సభ్యుడు నరేష్ అన్నారు. ఆదివారం నాడు మండల పరిధి చందంపేటలో పర్యటించి ఇంటింటికి తిరిగి మరుగుదొడ్ల వినియోగం, పారిశుధ్యం అంశాలపై ఆరా తీశారు. అనంతరం అంగన్‌వాడీ పాఠశాలను తనిఖీ చేశారు. డంపింగ్ యార్డులో తడి చెత్త-పొడి చెత్త వేరు చేసే అంశంతో పాటు వైకుంఠదామాలను పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులగురించి సర్పంచిని, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రామంలో పర్యటించి పరిశీలించిన పలు అంశాలపై పై అధికారులకు నివేదిక రూపంలో అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్,ఎంపీవో గిరిధర్‌రెడ్డి, ఏపీవో వెంకట సాయిగౌడ్, సర్పంచి శ్రీలత,పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

-బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

మెదక్ అర్బన్, జూలై 23 ప్రభాతవార్త : కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలకు డబుల్ బెడ్‌రూంలు ఇస్తామని చెప్పి గద్దెనెక్కిన తరు వాత ఇచ్చిన హామీని విస్మరించడాన్ని నిరసిస్తూ ఈ నెల 24వ తేదీన సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తా మని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మెదక్ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ధర్నాలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న వారు, అర్హులు అందరు పాల్గొనాలని కోరారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు ప్రాతినధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి, మదన్‌రెడ్డిలను మీ మీ నియోజకవర్గాల్లో డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం ఎంత మంది దర ఖాస్తు చేసుకున్నారు, ఎంత మందికి అందజేశారని ప్రశ్నించారు. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తా మని హామీ ఇచ్చి అందజేయడంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేరిట దేశంలో కోట్లాది గృహాలను కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని మోసంచేస్తున్న టువంటి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీ యాలన్నారు. రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామన్నారు. సోమవారం జరగబోయే దీక్షకు ముఖ్య అతిథిగా నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ విచ్చేస్తారని ఆయన తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమ యానికి రావాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, పట్టణ అధ్య క్షులు నాయిని ప్రసాద్, జిల్లా నాయకులు ఎంఎల్ఎన్ రెడ్డి, కల్కి నాగరాజు, నిఖిల్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

కూలిన నివాస గృహం

చిన్నశంకరంపేట, జూలై 23, ప్రభాతవార్త: మూడు,నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధి వెంకట్‌రావుపల్లి గ్రామానికి చెందిన రాజీవ్ నివాసగృహం ఆదివారం కూలిపోయింది. వర్షానికి మూడు క్వింటాళ్ల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పాడైనట్లు బాధితుడు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఏడుగురు కుటుంబసభ్యులం నివాసం ఉంటున్నామని, ప్రభుత్వమే తమను ఆదుకోవాలని బాధితుడు ప్రభుత్వాన్ని కోరారు.

వెంకట్‌రావుపల్లిలో కూలిన నివాస గృహం

బలిజ సమాజానికి ప్రభుత్వం పెద్దపీట

మంత్రి తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి, కాంగ్రెస్ హయాంలో వీరశైవ బలిజ సమాజాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని..ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బలిజ సమాజానికి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో వీరశైవ లింగ బలిజ సమాజం జిల్లా అధ్యక్షుడు ఆకుల ప్రశాంత్ అధ్యక్షతన అదివారం ఏర్పాటు చేసిన జిల్లా వీరశైవ లింగ బలిజ సమాజం జిల్లా మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. 12వ శతాబ్దాంలోనే లింగ, వర్ణవివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసి కష్టం అంటే ఏమిటో తెలియజేసిన గొప్ప మహానుభావుడు బసవేశ్వరుడని అన్నారు. బసవేశ్వరుడు ప్రజారంజక పాలన అందించారని గుర్తు చేశారు. సిఎం కెసిఆర్ బసవేశ్వరున్ని జయంతి అధికారికంగా నిర్వహించి ఆయన గొప్పతనాన్ని గుర్తించారని తెలిపారు. ట్యాంక్ బండ్‌పై రూ.కోటి బసవేశ్వరుని విగ్రహం ఏర్పాటు చేసి జాతి గౌరవాన్ని పెంచారని చెప్పారు. కోకపేటలో రూ.20 కోట్ల విలువగల భూమిని బసవేశ్వర భవన నిర్మాణానికి కేటాయించి రూ.30 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. బసవేశ్వరుని అలోచనలు అమలు చేస్తూ సిఎం కెసిఆర్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. సాగునీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ అని పేరు పెట్టుకున్నామన్నారు. జిల్లా కేంద్రంలో బసవేశ్వరుని భవనం నిర్మిస్తామన్నారు. అలాగే గజ్వేల్, చేర్యాల, బెజ్జంకి, హుస్నాబాద్, దుబ్బాక తదితర ప్రాంతాల్లోనూ బసవేశ్వరుని భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. పేదలను ఆదుకోవడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాలో రుద్రభూమికి అవసరమైన స్థలం కేటాయిస్తామన్నారు. జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బలిజ సమాజానికి రాజకీయ ప్రాధాన్యత పెరిగిందన్నారు. బసవేశ్వరుని జయంతి అధికారికంగా నిర్వహిస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, సిద్దిపేట పట్టణ బలిజ సమాజం గౌరవాధ్యక్షులు నరకుల్ల శివప్ప, జిల్లా అధ్యక్షులు అకుల ప్రశాంత్, జిల్లా గౌరవాధ్యక్షులు భద్రప్ప తదితరులు మాట్లాడారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కడవెర్గు రాజనర్సు, బలిజ సమాజం నాయకులు యాదగిరి, రాము, మహాదేవుని శ్రీనివాస్, నాగరాజు,రాజమౌళి, వీరేశం, అశోక్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మా ఓటు హరీష్‌రావుకే అంటూ వీరశైవ లింగ బలిజ సమాజం ఏకగ్రీవ తీర్మానం చేశారు.

మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు



కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలను కలిసిన బిజెపి నాయకులు

కేంద్ర మంత్రి రూపాలను కలిసిన బిజెపి నాయకులు

జహీరాబాద్, జూలై 23, ప్రభాతవార్త: కామారెడ్డి అసెంబ్లీ పరిధిలోని బిబిపేట మండలంలో నిర్వహించిన జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఆయా మోర్చాల సంయుక్త సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలను జహీరాబాద్ భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రూపాల మాట్లాడుతూ బిజెపికి ఆయా మోర్చాలు ఆయువుపట్టువన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మోర్చాలు ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అవినితీ పాలనను, కులుంబ పాలనను ఎండగట్టలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథం, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ అనిల్, ఎస్‌సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ పాటిల్, బిజెవైఎం, బిజెపి నాయకులు బాల్‌రెడ్డి, విశ్వనాథ్, ప్రభాకర్, రాము, నర్సింలు, ప్రకాష్ నాయక్, పురుషోత్తం, నర్సింగ్ పవార్, రాజురెడ్డి, రమేష్, సాయికుమార్, తుకారాం, మహేష్, నరేష్, వినోద్, బిచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.
ఫోటో-5 రిలే నిరాహ దిక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు

119వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

రామాయంపేట, జూలై 23, ప్రభాతవార్త:
రామాయంపేట పట్టణంలో రెవెన్యూ డివిజన్ చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 119వ రోజుకు చేరింది ఈ సందర్భంగా టీజేఎస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ నిజ్జన రమేష్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. నిజ్జన రమేష్, జేఏసి నాయకులు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన, స్థానిక నాయకత్వం పైన ఉంటుందన్నారు. కానీ 119 రోజులుగా రెవెన్యూ డివిజన్ కోసం ఉద్యమం చేస్తున్నప్పటికీ ఎంత మాత్రం స్పందించకపోవడం బాధకరమన్నారు. దూరంగా ఉండే పెద్ద నాయకులకు, రామాయంపేట పరిసర ప్రాంత ఇబ్బందులు, సమస్యలు తెలియకపోయినా, రామాయంపేటలో ఉంటున్న స్థానిక నాయకులకు ఇక్కడి ప్రాంత సమస్యలు, అవసరాలు పూర్తిగా తెలుస్తాయని, వారు కూడ స్పందించకపోవడం పట్ల వీరి ఆంతర్యం ఏమిటని వారు విచారణ వ్యక్తం చేశారు. ఇప్పటికైన స్పందించి రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీజేఎస్, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

పిట్లం వెళ్లే రోడ్డులో ప్రమాదపుంటంచున లారీ

దెబ్బతిన్న రోడ్డు- భయాందోళనలో వాహనదారులు

కంగ్టి, జూలై 23, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కంగ్టి నుంచి పిట్లం వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతింది. అటుగుండా ప్రయాణించే వాహన చోదకులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేయాల్సిన దుస్థితి దాపురించింది. అర కిలో మీటరు దూరం వరకు పూర్తిగా దెబ్బతినడంతో రోడ్డుపై ప్రయాణం భారంగా మారిందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గత 4 సంవత్సరాలుగా కంగ్టి నుంచి దేగుల్‌వాడి, కామారెడ్డి జిల్లా పిట్లం వరకు రోడ్డును నిర్మించారు కాని అర కిలో మీటరు రోడ్డుకు మరమ్మత్తులు చేయించడంలో అధికారులు మరిచిపోవడంతో నిత్యం వాహన చోదకులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేయాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు సూచిస్తున్నారు.

గోవా మద్యం స్వాధీనం

జహీరాబాద్, జులై 23, ప్రభాతవార్త: గోవా రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఆదివారం ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం ఉదయం చిరాగ్‌పల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ చెక్‌పోస్టువద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా గోవా నుంచి అక్రమంగా రాష్ట్రంలోకి సరఫరా చేస్తున్న 18.36 లీటర్లు (26 బాటిల్స్) సీజ్ చేయడం జరిగిందని జహీరాబాద్ ఎక్సైజ్ సిఐ అశోక్‌కుమార్ తెలిపారు. దాడుల్లో ఎసి ఎన్‌ఫోర్స్‌మెంట్ మెదక్ డిటిఎఫ్ సంగారెడ్డి, సిపి జహీరాబాద్, బిపిఎంపి జహీరాబాద్‌లు పాల్గొన్నారు.

అక్రమంగా తరలుతున్న గోవా మద్యాన్ని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

వైభవంగా లాల్ కమాన్ గడి మైసమ్మకు బోనాలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
ప్రజలను చల్లంగా చూడు తల్లి అంటూ గడి మైసమ్మను వేడుకున్నట్లు రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం పర్యవేక్షణలో వైశ్య నిర్వాహకులు కూర శ్రీను, స్వప్న ఆధ్వర్యంలో అదివారం తొలిసారిగా వైశ్యులచే జిల్లా కేంద్రంలో వైభవంగా లాల్‌కమాన్ గడి మైసమ్మకు బోనాలు ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. అమ్మవారి ఆశీస్సులతో ఈ ఏడు వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి మంచి పంటలు పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి ఏటా అషాడ మాసం పురస్కరించుకుని జరిపే బోనాల ఉత్సవాల్లో భాగంగా ప్రప్రథమంగా వైశ్యుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న బోనాల ఉత్సవంలో వందలాది మహిళలు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆర్య వైశ్యులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల అందజేత

జిల్లా కేంద్రంలోని వయోల గార్డెన్‌లో ఆదివారం సావిత్రిబాయి ఉమెన్స్ వెల్ఫేర్ అర్గనైజేషన్ సౌజన్యంతో షెడ్యూల్ కులాల నిరుద్యోగ మహిళలకు జిల్లాలోని 4 కేంద్రాలకు గ్రామానికి 35 చొప్పున 140 మందికి ఉచిత కుట్టుమిషన్లను మంత్రి హరీష్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద, దళిత మహిళలకు శిక్షణ కార్యక్రమం చేపట్టి మిషన్లు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, సావిత్రిబాయి ఉమెన్స్ వెల్ఫేర్ అర్గనైజేషన్ చైర్మన్ మాధవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీరాంరెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఆశాకార్యకర్త ల వేతనం రూ. 9.900...

వైద్య ఆరోగ్య రంగం మొదట ఆశా కార్యకర్తతో ప్రారంభం అవుతుందని..మీ పనితీరుతో ప్రజారోగ్యం బాగుటుందని మంత్రి హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో అదివారం ఆశా కార్యకర్తల నియామకాలు, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గం పరిధిలోని అక్రిడిటెడ్ సోషల్ హెల్త్ యాక్టివిస్ట్ (అశా) నియమితులైన 46 మంది ఆశా కార్యకర్తలకు నియామక పత్రాలను అందజేసి మాట్లాడారు. గత కాంగ్రెస్‌పాలనలో నాయకులు ఆశాకార్యకర్త ఉద్యోగాలను అమ్ముకునేవారని ఆరోపించారు. అర్హులైన నిజమైన పేదలకు ఆశా ఉద్యోగాలు పారదర్శకంగా ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 835 మంది ఆశా కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. ఆశా కార్యకర్తలకు రూ.9900 జీతం ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతకుముందు కాకతీయ యూనివర్శిటీ నుంచి డాక్టర్ బానోతు రజిత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయపై పరిశోధన జరిపి రచించిన పుస్తకాన్ని అవిష్కరించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మచ్చ విజత వేణుగోపాల్‌రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాం, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి హరీష్‌రావు

లాల్ కమాన్ గడి మైసమ్మకు బోనాలు తీసుకెళ్తున్న అర్యవైశ్య మహిళలతో మంత్రి హరీష్‌రావు

వాక్ చేస్తూ రోడ్డుపై ఉన్న చెత్త, చెదారాన్ని, ప్లాస్టిక్ పేపర్లు, బాటిళ్లు తీసి వేస్తున్న సీపీ శ్వేత

ఆరోగ్య, స్వచ్ఛ సిద్దిపేటకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి : సీపీ శ్వేత

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
ఆరోగ్య, స్వచ్ఛ సిద్దిపేటలో భాగంగా వాక్ చేస్తూ రోడ్డుపై ఉన్న తడి, పొడి చెత్తను, ప్లాస్టిక్ పేపర్లు, ప్లాస్టిక్ బాటిళ్లు తీసి వేసినట్లు సీపీ శ్వేత తెలిపారు. సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్, పోలీసు శాఖ అధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో అదివారం వాక్‌చేస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుంచి పాత బస్టాండు వరకు మెయిన్ రోడ్డుపై ఉన్న తడి, పొడి చెత్త తీసివేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ స్వచ్ఛ సిద్దిపేటలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సిద్దిపేట పట్టణానికి ఎన్నో అవార్డులు, రివార్డులు వచ్చాయన్నారు. సిద్దిపేట పట్టణం పరిశుభ్రతకు, పచ్చదనానికి మారుపేరుగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తడి, పొడి, హానికరమైన వస్తువులను వేర్వేగా చేసి మున్సిపల్ వాహనానికి అందించాలన్నారు. రోడ్లపై తడి, పొడి చెత్తను వేయొద్దన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. జిల్లాలో ఎన్నో గ్రామాలు స్వచ్ఛతకు మారుపేరుగా నిలుస్తున్నాయన్నారు. స్వచ్ఛ,ఆరోగ్య సిద్దిపేటకోసం మంత్రి హరీష్‌రావు ఎన్నో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ శుభ్రత, పరిశుభ్రత పాటిస్తే అనారోగ్య బారిన పడకుండా ఉంటారని తెలిపారు. రన్నింగ్,వాకింగ్,యోగ,ధ్యాన్యం, స్విమ్మింగ్ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సామాజిక పర్యావరణ ప్రేమికురాలు డాక్టర్ శాంతి, ఏసీపీ కేతినేని సురేందర్‌రెడ్డి, సీఐ కృష్ణారెడ్డి, మాజీ చైర్మన్ రాజనర్సు,వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాపు ండ్డి, సభ్యులు పరంధాములు,రాజిరెడ్డి, అశోక్, రాజు, సుజాత, మాలతి, సురేందర్‌రెడ్డి,రమాదేవి,రాజిరెడ్డి, అనిత పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

-కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు బాలకిషన్

కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న బాలకిషన్

గజ్వేల్ టౌన్, జూలై 23 (ప్రభాతవార్త): రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 18 రోజులుగా జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైందికాదని కెవిపిఎస్ జిల్లాఅధ్యక్షుడు బాలకిషన్ అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని ఐటిసి కార్యాలయం వద్ద జరుగుతున్న గజ్వేల్ మండల గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాల్లో వెట్టి చాకిరి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి జీతాలు పెంచుతామని సిఎం కెసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే హామీ ఇచ్చారని తెలిపారు. కానీ ఇంత వరకు అమలుకు నోచుకోలేదని, కనీస వేతనాలు సవరించడంలేదన్నారు. 18 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, పారిశుద్ధ్య పనులు జరుగక చెత్తచెదారం గ్రామాల్లో పేరుకుపోయినా ఎందుకు స్పందించడంలేదో అర్థం కావడంలేదన్నారు. వారి సమస్యలు పరిష్కరించి 11వ పిఆర్‌సి ప్రకారం రూ.19వేల వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ చేసి ఉద్యోగులుగా గుర్తించి ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వెంకట్‌చారి, యూనియన్ నాయకులు, కార్మికులు స్వామి, మహాలక్ష్మి, యాదగిరి తదితరులు ఉన్నారు.

టెంకటిలో కేంద్ర బృందం పర్యటన

పెద్దశంకరంపేట, జూలై 23 ప్రభాతవార్త: మండల పరిధిలోని టెంకటి గ్రామంలో స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ అవార్డు ఎంపికలో భాగంగా కేంద్ర బృంద రిసోర్స్ పర్సన్ మధు ఆదివారం పర్యటించారు. గ్రామం లో అంగన్‌వాడీ కేంద్రంతో పాటు ప్రభుత్వ పాఠశాల

ఘనంగా ఐఎంటి స్నాతకోత్సవ వేడుకలు

స్నాతకోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఐఎంటి విద్యాసంస్థ విద్యార్థులు

హైదరాబాద్, జూలై 23,ప్రభాతవార్త: ఐఎంటి హైదరాబాద్ తమ క్యాంపస్‌లో శనివారం సంస్థ స్నాతకోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించింది. డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీహర్షరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ రెడ్డీస్ చైర్మన్ సతీష్‌రెడ్డి హాజరయ్యారు. ముఖ్యఅతిథి డా.సతీష్‌రెడ్డి మాట్లాడుతూ తాను కెమికల్ ఇంజనీరింగ్ చదివి రసాయన శాస్త్రవేత్తగా పనిచేసినప్పటికీ ,తన సుదీర్ఘ కెరీర్‌లో వివిధ నిర్వాహణ పాత్రలు పోషించనన్నారు. తన కెరీర్‌లో తెలుసుకున్న అంశాలను అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటున్నానని వెల్లడించారు. ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్‌ను పొందాలని ఆయన ఆకాంక్షించారు. డాక్టర్ శ్రీహర్షరెడ్డి తన వార్షిక నివేదిక సమర్పిస్తూ ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థులు సాధించిన విజయాలను వెల్లడించారు. గ్లోబల్ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్ గురించి మాట్లాడుతూ ఫ్రాన్స్ ,సింగపూర్, జర్మనీ, యునైటెడ్ స్టేట్స్‌వంటి దేశాలల్లో విభిన్న సంస్కృతులు, విలువలు ,వ్యాపార పద్ధతులకు విద్యార్థులు తెలుసుకునేందుకు వినూత్నమై కార్యక్రమం ప్రారంభించామన్నారు. డిఈషా,బార్‌క్లేస్ ,యాక్సెంచర్‌తో సహా దాదాపు 68 కంపెనీలు నియామకాల కోసం క్యాంపస్ సందర్శించి ప్లేస్‌మెంట్ కల్పించారని తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పథకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంటి హైదరాబద్ బిజినెస్ స్కూల్ ఛీఫ్ మెంటర్ కమల్‌నాథ్, అకాడమిక్స్ డీన్ ఆడక్టర్ చక్రపాణి చతుర్వేది తదితరులు పాల్గొన్నారు.

మంగళంపల్లి బాలమురళీకృష్ణకు సంగీత నృత్య నీరాజనం

పురస్కారగ్రహీతలైన కళాకారులతో డా. ఎం.శ్రీనివాసరావు తదితరులు

నాంపల్లి, జూలై 23 ప్రభాతవార్త : ప్రాచీనకాలం నుండి భారతీయ శాస్త్రీయ సంప్రదాయ సంగీత నృత్యకళలు ఎంతో ప్రాముఖ్యతను, ప్రాచుర్యం, పేరుప్రఖ్యాతులను సంతరించుకొని వైవిధ్యభరితంగా విరాజిల్లుతూ మన సంస్కృతికి నిలువెత్తు నిదర్శనంగా విరాజిల్లుతూ వస్తున్నాయని, కళలను, కళాకారులను ప్రోత్సహించి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ప్రవచనకర్త డా. మైలవరపు శ్రీనివాసరావు అందుకు సంస్కృతి కళాధార పేరున విశేషకృషి చేస్తున్న సంస్కృతి కార్పొరేట్ సర్వీసెస్, సురభి అకాడమీల నిర్వాహకులు, గురువులను, పూర్తి సహకారమందిస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులను ఎంతగానో అభినందించారు. విశ్వవిఖ్యాత గాయకుడు పద్మవిభూషణ్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ స్మారకార్థం సంస్కృతి కార్పొరేట్ సర్వీసెస్, శ్రీ సురభి అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఉదయం 9నుండి రాత్రి 9గంటల వరకు 15మంది గురువుల పర్యవేక్షణలో 170మంది కళాకారుల శాస్త్రీయ సంప్రదాయ సంగీత నృత్య ప్రదర్శనలతో సంస్కృతి కళాధార 2023 శీర్షికన ఘనంగా సంగీత నృత్యకళా నివాళులర్పించారు.

రాష్ట్రాభివృద్ధి కోసం కెటిఆర్ కృషి : మంత్రి తలసాని

మంత్రి తలసాని నివాసంలో జయహో రామన్న సాంగ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

అడ్డగుట్ట,జూలై 23 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నూతన పరిశ్రమలు, ఐటీ రంగం అభివృద్ధికి రాష్ట్ర మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటిఆర్) ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఎన్.ఆర్.ఐ. చాడ సృజన్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన జయహో రామన్న సాంగ్‌ను రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం మారేడ్‌పల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ సింప్లింగ్ సిటీతో ఉంటూ పక్కా ప్లాన్‌తో పనిచేస్తూ కేటిఆర్ ప్రత్యేక గుర్తింపును సాధించారన్నారు. పట్టుదల,కృషి లక్ష్యాలను సాధించడంలో యువతకు కేటిఆర్ ఆదర్శనీయమన్నారు. కేటిఆర్ దేశ విదేశాల్లో విస్తృతంగా పర్యటించి రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేలా కృషి చేశారన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందిన గొప్ప నాయకుడు కేటిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ అనీల్ కుమార్, ప్రకాశ్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, ఎన్. ఆర్.ఐ.మహేశ్ గుప్త పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో ప్రజలకు అన్ని వేళల అందుబాటులో..

మోతీనగర్‌లో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎ లైన్స్ క్లబ్ బంజారాహిల్స్ 51 వ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న కెల్లా వెంకట్రావు

యూసుఫ్‌గూడ, జూలై 23, ప్రభా తవార్త : సేవా దృక్పథంతో ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న లయన్ కెల్లా వెంకట్రావు అధ్యక్షునిగా నియమించ బడటం అభినందనీయమని ఇన్స్టాలేషన్ ఆఫీసర్ పిడిజి లయన్ డాక్టర్ రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మోతీనగర్‌లోని బాంకెట్ హాల్‌లో జరిగిన సమావేశంలో వివేకానందనగర్ కు చెందిన కెల్లా వెంకట్రావును లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎ లయన్స్ క్లబ్ బంజారహిల్స్ 51వ అధ్యక్షునిగా నియమించబడ్డారు. ఈసందర్భంగా ప్రమాణ స్వీకారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా డాక్టర్ రాజ్‌గోపాల్‌రెడ్డి పాల్గొని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక నిధులుగా ఆర్గనైజేషన్ హాబీబ్ సుల్తాన్ ఆలీ, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మహేంద్ర కుమార్ రెడ్డి, రీజన్ 5చైర్‌పర్సన్ లయన్ రోనంకి జగన్నాథం, జోన్‌చైర్ పర్సన్ గోపాలకృష్ణ, ఈవెంట్ చైర్ పర్సన్ లయన్ సిహెచ్ సత్యనారాయణ, క్లబ్ నిర్వాహకులు లయన్ టివి సుబ్బారావు, లైన్స్ క్లబ్ బంజార హిల్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో పొత్తులుండవు.. 119 స్థానాలకు పోటీ చేస్తాం

తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పి.వినయ్ కుమార్

జెండా ఆవిష్కరణలో పాల్గొన్న వినయ్ కుమార్

కూకట్‌పల్లి, జులై 23, ప్రభాతవార్త : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని, ఏ పార్టతోను పొత్తులుండవని ఆ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పి.వినయ్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేస్తామని ఆయన అన్నారు. ఫిల్మ్‌నగర్‌లోని ప్రశాషన్ నగర్‌లో తెలంగాణ సమాజ కాంగ్రెస్ జండాను ఆదివారం ఆవిష్కరించిన అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ఆదివారం వినయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ అత్యంత వేగంగా నిర్వహిస్తున్నామని, క్షేత్రస్థాయిలోకి పార్టీని తీసుకెళ్ళడమే తరువాయన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలను బద్దలు కొట్టడానికే తమ పార్టీ ఆవిర్భవించిందని, బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలే లక్ష్యంగా పని చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఎస్సిని ముఖ్యమంత్రిని చేస్తానని ముఖ్యమంత్రి కెసిఆర్ మాట తప్పితే, ఎస్టిని ముఖ్యమంత్రిని చేస్తానని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నాటకాలాడుతున్నారని, బడుగు బలహీన వార్గల అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేయటమే తెలంగాణ సమాజ కాంగ్రెస్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 60శాతం జనాభా ఉన్న బిసిల పేరెత్తడానికే తెలంగాణ ప్రధాన పార్టీలు భయపడుతున్నాయని అన్నారు. రాష్ట్రం కోసం కొట్లాడిన ఉద్యమకారులు, అమరుల కుటుంబాలను ముఖ్యమంత్రి పట్టించుకోవడంలేదని ఆయన వాపోయారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవడానికి ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరహరి, రామక్రిష్ణ, వెంకట్‌రెడ్డి, గౌతమ్, గంగాధర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పహాడీషరీఫ్‌లో ఘనంగా బోనాలు

సరూర్‌నగర్, జూలై 23 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీ పహాడీషరీఫ్‌లో ఆదివారం బోనాల పండుగ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ మహిళలు గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. కాగా పండుగ సందర్భంగా పహాడీషరీఫ్‌కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ యువ నాయకుడు, జాతీయ బిఆర్ఎస్ మీడియా స్పోక్ స్పర్సన్ పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుర్రంగూడలో వైభవంగా బోనాలు.. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గుర్రంగూడలో ఆదివారం బోనాల పండుగ వైభవంగా జరిగింది. రెండు రోజుల పాటు జరిగే ఈ బోనాల పండుగలో భాగంగా గ్రామస్తులు మొదటి రోజు పోచమ్మ పోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు.

నియోజకవర్గం ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలిబి ఎమ్మెల్యే ముఠాగోపాల్

పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, గుండు జగదీశ్ బాబు

చిక్కడపల్లి, జూలై 23 ప్రభాతవార్త: చిక్కడపల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాలు ఉత్సవాలు సంఘం అధ్యక్షుడు గుండు జగదీశ్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గం ప్రజలందరు సుఖసంతోశాలతో ఉండాలని, అమ్మవారిని వేడుకున్నారు. బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ పాక జ్ఞానేశ్వరి, రవిప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ముఠాపద్మానరేశ్, అరుణజయేందర్‌బాబు, మత్స్యకార సంఘం నాయకులు లెల్లెల బాలకృష్ణ, కొప్పు పద్మ, గంగతెపోత్సవ కమిటీ అధ్యక్షుడు మహేందర్‌కుమార్, గంగపుత్ర సంఘం నాయకులు ఎం.వినోద్, ఎన్.వెంకటేశ్, పి.యాదగిరి, కె.నరసింహా, అంజయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు పెద్దపల్లి సుజాత, ప్రధాన కార్యదర్శి గుండు ధనలక్ష్మి, సుమలత, భారతతి, రాధాదేవి, బిఆర్ఎస్ నేతలు ముఠానరేశ్, రవిశంకర్ గుప్త, గడ్డమీది శ్రీనివాస్, పిఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : మర్రిరాజశేఖర్ రెడ్డి

ఈస్ట్ మారేడ్‌పల్లి దేవాలయంలో పూజలు చేసస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్,జూలై 23 ప్రభాతవార్త: మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలని, అదే విధంగా అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు మాజీ కార్పొరేటర్ లాస్య నందిత, బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ హారిక ఆనంద్‌లు తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని మోండా డివిజన్‌లోని ఈస్ట్ మారేడ్‌పల్లి పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్, పార్వతరసాని శ్యామ్,భాగ్యశ్రీ, బిఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను మార్కెట్ డైరెక్టర్ బత్తుల నారాయణ, బిఆర్ఎస్ నేతలు పరశరామ్, నర్సింగ్, ఎస్.రాము, మేకల చందర్‌లు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

గిరిగిరి గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటుల

నార్సింగి, జూలై 23 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గిరిగిగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఆదివారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ముఖ్య సలహాదారులుగా వెంకటేష్ యాదవ్, శ్రీకాంత్‌రావ్, అధ్యక్షులుగా డి.పద్మారావ్, ఉపాధ్యక్షులుగా విఠలాచారి, శాంసన్, కార్యదర్శిలుగా విజయ్, ప్రభుదాస్, సంయుక్త కార్యదర్శిలుగా మహేందర్, దేవేందర్, కోశాధికారిగా సహదేవ్ నాయుడు, స్వరూప్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సురేష్‌రెడ్డి, శ్రీనివాస్, సంజీవ, మహేష్‌గౌడ్, షఫీ, మహిళా కార్యదర్శిలుగా లక్ష్మమ్మ, సభ్యులుగా లింగారెడ్డి, రవి కుమార్, లక్ష్మణ్, నాగేష్, బాలకృష్ణ, రమేష్, చెన్నారాం, జంగయ్య, శ్రీనాథ్, సోను, ఆనంద్, నజీర్, సత్యనారాయణ, శ్రీనివాస్, రాజేష్, నిరంజన్, యాదయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప బోనాల ఉత్సవాలు

ఎల్.బి.నగర్, జులై 23 ప్రభాతవార్త : ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప దేవాలయం బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బోనాల ఉత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో వారు డోలు వాయించారు.ఈ కార్యక్రమంలో కురమ సంఘం పెద్దలు చంద్రయ్య, ఐలయ్య, నర్సింహ, మన్న రవికుమార్,తలాటి, రమేష్ మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్ఞానేశ్వర్‌యాదవ్, శేఖర్‌ముదిరాజ్, శ్రావణ్‌కురుమ, శ్రీధర్, విజయ్, టైగర్ శివ, విప్లవరెడ్డి,అనిల్‌రెడ్డి, కార్తీక్ దయాకర్, సాయికుమార్, మహేష్, గణేష్, అనిల్ పాల్గొన్నారు.

బిఎంఆర్ ఎస్టేట్ అధ్యక్షునిగా రాజుగుప్తా

ఎల్.బి.నగర్, జులై 23 ప్రభాతవార్త : చైతన్యపురి డివిజన్ ప్రభాత్‌నగర్‌లోని బిఎంఆర్ ఎస్టేట్ అధ్యక్షునిగా రాజుగుప్తా ఆదివారం నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్టేట్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

మణిపూర్ మారణహోమానికి క్రైస్తవుల నిరసన ప్రదర్శన

అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న క్రైస్తవులు

సైఫాబాద్, జులై 23 ప్రభాతవార్త: మణిపుర్‌లో జరిగిన మారణహోమంకు నిరసనగా వందలాది మంది క్రైస్తవులు ఆదివారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేశారు. వర్షాన్ని సైతం లేక్కచేయకుండా ప్రధాని నరేంద్రమోదీ, బిజెపికి వ్యతిరేకంగా రోడ్డు మీదకు వచ్చి నినాదాలు చేశారు. మోదీ, బిజెపి, ఆర్ఎస్ఎస్ హాఠావో దేశ్‌కు బచావో వంటి నినాదాలతో ఆప్రాంతమంతా దద్దరిల్లింది. భక్తిగీతాలను అలపించారు. తెలంగాణ యునైటెడ్ క్రిస్తియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్, ట్విన్ సిటిస్ పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో ఈ నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ క్రైస్తవ మత బోధకుడు కె.ఎ.పాల్ మాట్లాడుతూ మణిపుర్‌లో మారణహోం జరుగుతుంటే మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పట్టించుకోకపోవడం సిగ్గుచేటని నిశితంగా విమర్శించారు. ఆదివాసీ అమ్మాయిలను నగ్నంగా చేసి ఊరేగేస్తుంటే కేంద్రం ఎం చేస్తున్నదని ప్రశ్నించారు. బిజెపికి హాఠావో, మోదీకి హాఠావో, ఆర్ఎస్ఎస్‌కి హాఠావో అని నినాదించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి, కేంద్రంలోనూ, తెలంగాణలోనూ చిత్తుచిత్తుగా ఓడిస్తామని ఆయన హెచ్చరించారు. క్రైస్తవులు, ముస్లింలు, హైందవులంతా ఒక్కటేనని స్పష్టం చేశారు. మణిపుర్‌లో జరిగిన సంఘటనలను చూసి ప్రపంచమంతా నివ్వేరపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న బిజెపి ప్రభుత్వానికి మోదీ వత్తాసు పలుకుతున్నారని, అందుకే అక్కడ మారణ హోమం జరిగిందని, ఆనేక మంది చనిపోయారని, అమాయకులైన ఆదివాసీ క్రైస్తవులపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని, ఈ సంఘటనలను అందరూ ఖండించాలని కె.ఎ.పాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.సాల్మన్‌రాజు, ప్రముఖ క్రైస్తవ నాయకుడు స్లివ్ గెలిలియా తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డిని సత్కరించిన దామోదర్‌రెడ్డి

బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు అందరు కృషి చేయాలి

హైదరాబాద్, జులై 23 ప్రభాతవార్త: కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని బిజెపి రాష్ట్ర నాయకులు, సీనియర్ న్యాయవాది చల్లా దామోదర్‌రెడ్డి, పలువురు నాయకులు ఆయన్ని ఆదివారం నాడిక్కడ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టి.గోవర్ధన్‌రెడ్డి, టి.ఇంద్రారెడ్డి, కె.రవీందర్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలగంగాధర్ జయంతి

బాలగంగాధర్ తిలక్ విగ్రహానికి నివాళులు అర్పించిన ప్రముఖులు

హైదరాబాద్, జులై 23 ప్రభాతవార్త: బేగంబజార్‌లోని బేతిభవన్‌లో గణేష్ ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి చైర్మన్ భగవానరావుతోపాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.రామన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలగంగాధర్‌తిలక్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూల మాలవేసి వారు ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ తిలక్‌సమాజానికి, దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. స్వరాజ్యం తన జన్మహక్కు అని ప్రకటించి దేశస్వాతంత్ర్య ఉద్యమాన్ని శివాజీ, శ్రీగణేష్ ఉత్సవాల ద్వారా దేశ ప్రజల ఐక్యతను ఏకతాటిపై తీసుకువచ్చారని వారు గుర్తు చేశారు.

పరిసర ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలి : ఎమ్మెల్యే మాధవరం

క్యాంప్ ఆఫీస్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

కెపిహెచ్‌బి కాలనీ, జులై 23, ప్రభాతవార్త : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. కూకట్‌పల్లి మెట్రో పార్క్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఎమ్యేల్యే క్యాంప్ ఆఫీస్‌ను ఆదివారం ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే బిల్డింగ్‌లోని కొన్ని మార్పులు చేర్పులను నిర్మాణదారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంప్ కార్యాలయం చుట్టూ ఆహ్లాదకరమైన మొక్కలు పెంచాలని తెలిపారు. అతి త్వరలోనే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ప్రారంభిస్తామని అన్నారు.

మారణ హోమానికి ప్రధాని బాధ్యత వహించాలి

సైఫాబాద్, జులై 23 ప్రభాతవార్త: మణిపుర్‌లో జరిగిన మారణహోమానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర సిఎం తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. మణిపుర్‌లో గత మూడు నెలలుగా ఆదివాసీ కుకిలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, నగ్నంగా ఊరేగింపులు నిర్వహించడం జరుగుతుంటే అక్కడి బజెపి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఎంచేస్తున్నదని ప్రశ్నించారు. తక్షణమే ఆదివాసీ కుకి ప్రజలకు ప్రధాని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రాణాలను కోల్పోయిన కుటుంబాలను, దాడులకు గురైనవారిని ప్రభుత్వం అదుకోవాలని, ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

హక్కులను సాధించడమే లక్ష్యంగా బ్రాహ్మణులు పనిచేయాలి

సమావేశంలో పాల్గొన్న సమాఖ్య ప్రతినిధులు చక్కిలం సుధాకర్ తదితరులు

సైఫాబాద్, జులై 23 ప్రభాతవార్త: లోక కళ్యాణం కోసం కృషి చేసే బ్రాహ్మణులు హక్కులు, సమస్యలు ఐక్యంగా సాధించుకోవాల్సిన అవసరం ఉదందని బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఛైర్మన్ చక్కిలం సుధాకర్ పిలుపునిచ్చారు. బ్రాహ్మణుల ఐక్యతతోనే అన్ని సాధ్యమవుతాయని చెప్పారు. సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం శ్రీనగర్ కాలనీలోని శ్రీవేంకటేశ్వర కళ్యాణ మండపంలో సమాఖ్య 22వ రాష్ట్ర స్థాయి వివాహ పరిచయ వేదిక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. నిరుపేద బ్రాహ్మణులను పభుత్వంతోపాటు అభివృద్ధి చెందిన బ్రాహ్మణులు అదుకోవాలని విజ్ఞప్తి చేశారు. హక్కులను సాధించడమే లక్ష్యంగా పెట్టుకుని బ్రాహ్మణులు పనిచేయాలని సూచించారు. అంతకు ముందు ఆయన వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, గౌరవ అధ్యక్షుడు అన్నదానం సత్యనారాయణమూర్తి, ప్రధాన కార్యదర్శి కూచి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సినారె పురస్కారాల ప్రదానం

రవీంద్రభారతి, జూలై 23 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో సీల్‌వెల్ కార్పొరేషన్, కృతిలయ ఆర్ట్స్ అకాడమీ, నివేదిక ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో విశ్వవిఖ్యాత కవి, రచయిత పద్మవిభూషణ్ డా. సి.నారాయణరెడ్డి 92వ జయంతి వేడుకలు; పలువురు ప్రముఖులకు సినారె పురస్కారాల ప్రదానోత్సవంతోపాటు సీల్‌వెల్ సినీసుస్వరాలు శీర్షికన నవరస గాయని ఆమని నేతృత్వంలో వర్ధమాన గాయకులచే భలే మంచిరోజు పేరున దాశరథి, సినారెల అలనాటి ఆణిముత్యాల్లాంటి పాటలతో చిత్రగీతమాలిక కార్యక్రమాలు ఈ నెల 26 బుధవారం ఉదయం 9నుండి రాత్రి 9గంటల వరకు పెద్దయెత్తున నిర్వహిస్తున్నట్లు సీల్‌వెల్ సీఎండి బండారు సుబ్బారావు, కృతిలయ బి.భీమ్‌రెడ్డి, ఆమని, నివేదిత సుభాష్‌లు మీడియాకు తెలిపారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూ

మహిళ కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

మహిళ కార్మికులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

పటాన్‌చెరువు, జూలై 23, ప్రభాతవార్త: పటాన్‌చెరువు డివిజన్ పరిధిలో ఇటీవల మూతపడిన ఇంపీరియల్ గార్మెంట్స్ పరిశ్రమ మహిళా కార్మికులకు ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందించడంతోపాటు ఈఎస్ఐ నుంచి రావలసిన బకాయిలు త్వరగా ఇప్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హామీనిచ్చారు. ఆదివారం పరిశ్రమ మహిళా కార్మికులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమ మూసివేసిన సందర్భంలోనూ ప్రతి కార్మికురాలికి మూడు లక్షల రూపాయలకు పైగా పరిహారం అందించామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ ప్రభుత్వపరంగా ప్రతి సంక్షేమ పథకాన్ని వర్తింపజేసేందుకు కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సివిగా పదోన్నతి పొందిన విజయ్‌కృష్ణకు సన్మానం

సీఐ విజయ్‌కృష్ణను సన్మానిస్తున్న పలువురు నాయకులు

గుమ్మడిదల, జూలై 23, ప్రభాతవార్త: ఎస్ఐగా విధులు నిర్వహించి పదోన్నతిపొందిన విజయ్‌కృష్ణకు పలువురునాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ మధ్యకాలంలో సంగారెడ్డికి పదోన్నతిపై సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వెళ్లడంతో ఆదివారం గుమ్మడిదల నాయకులు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గ్యారాల మల్లేష్ ఆధ్వర్యంలో సీఐ విజయ్‌కృష్ణను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుం శ్రీనివాస్, నీరుడు రమేష్, శంకర్, గోపాల్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లల్లోకి చెరువు నీరు.. సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్

వరద నీటి సమస్య పరిష్కారానికి సూచనలు చేస్తున్న పుష్పనగేష్

రామచంద్రాపురం, జూలై 23, ప్రభాతవార్త: ఇటీవల కురిసిన వర్షాలతో ఇండ్లలోకి చేరిన వరదనీటి సమస్యను ఆదివారం కార్పొరేటర్ పుష్పనగేష్ అధికారులతో కలిసి పరిష్కరించారు. సాయినగర్ కాలనీ మెయిన్ రోడ్డు వద్ద వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు అవస్థలు పడుతూ వచ్చారు. విషయం తెలుసుకున్న పుష్పనగేష్ ఆదివారం జీహెచ్ఎంసీ మాన్‌సూన్, జలమండలి సిబ్బందితో కలిసి ఓపెన్ డ్రైన్ మూసుకుపోవడంతో వరద నీరు ఇండ్లలోకి, దుకాణాల్లోకి చేరుతున్నట్లు గుర్తించి ఓపెన్ డ్రైన్ తెరుచుకునేలా చేసి సమస్యను పరిష్కరించారు. సంఘటన స్థలం నుంచి ఓపెన్ డ్రైవ్ నిర్మాణానికి ప్రతిపాదన పూర్తిచేయాలని, త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని ఫోన్ ద్వార సంబంధిత ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. కాలనీలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, గోవర్ధన్‌రెడ్డి, సిఎం మల్లేష్, వెంకటేష్, రాజు, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కారెక్కిన జీర్లపల్లి ఎంపిటిసి ప్రవళిక

మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన జీర్లపల్లి ఎంపిటిసి ప్రవళిక

ఝరాసంగం, జూలై 23, ప్రభాతవార్త: మండలంలోని జీర్లపల్లి ఎంపిటిసి ప్రవళిక అనుచరులతో కలిసి ఆదివారం కారెక్కారు. హైదరాబాద్‌లో మంత్రి హరీష్‌రావు సమక్షంలో ఎంపి బిబి పాటిల్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమారనేతృత్వంలో పార్టీలో చేరిన ఎంపటిసి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మంత్రి హరీస్‌రావు కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితురాలినై తన 30 మంది అనుచరులతో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జీర్లపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, మాచ్‌నూర్ మాజీ సర్పంచ్ వెంకటేశం, కేతకి ఆలయ మాజీ కమిటి చైర్మన్ నర్సింహాగౌడ్, ఏడాకులపల్లి మాజీ సర్పంచ్ ప్రభు పాటిల్, నాగేందర్‌పాటిల్, వార్డు సభ్యులు, నాయకులు సురేష్, మాచునూర్ శ్రీనివాస్, కోహీర్ సంజీవులు, మల్లేష్ యాదవ్, మహ్మద్ షరీఫ్, విల్సన్, సాయిరాం గౌడ్, మహిపాల్, ఈశ్వర్, సంజీవులు, పుల్‌కుర్తి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

జహీరాబాద్, జూలై 23, ప్రభాతవార్త: ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభకు ప్రతి మాదిగ గడప నుంచి ఉద్యమంలో పాల్గొనాలని ఎమ్మార్పీయస్ జాతీయ అధికారప్రతినిధి బొర్రా బిక్షపతిమాదిగ ఏర్కొన్నారు. నియోజకవర్గంలోని ఎమ్మార్పీయస్, ఎమ్మెస్పీల ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో ఆదివారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమం చివర దశలో ఉందని, మాతిగల ఆత్మగౌరవ ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వానికి బలంగా వినిపించాల్సిన అవసరం ప్రతి మాదిగపై ఉందన్నారు. కార్యక్రమానికి మాదిగలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వినతి చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి సంగారెడ్డి జిల్లా కన్వీనర్ అబ్రహాం మాదిగ, కన్వీనర్ జయరాజ్ మాదిగ, ఎమ్మార్పీయస్ జిల్లా కో-ఆర్డినేటర్ మాతం చిరంజీవి మాదిగ, మండల నాయకులు ఉల్లాస్, నర్సిములు, సుకుమార్, బబ్లూ, కిట్టు మనోజ్, జనార్ధన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మార్పీయస్ నాయకులు

ప్రమాదాలు జరుగుతున్నా ఎమ్మెల్యేకు పట్టదా ?

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి రాజిరెడ్డి

గుమ్మడిదల, జూలై 23, ప్రభాతవార్త: మండల పరిధిలోని కానుకుంట గ్రామం నుండి గుమ్మడిదల వెళ్లే రోడ్డును బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డును చూస్తుంటే చెరువు మాదిరిగా ఉందన్నారు. రోడ్డుపై అనేక మంది వాహనాలపై వెళుతూ ప్రాణాలు పోగోట్టుకున్నా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అదేవిధంగా చిన్నపాటి వర్షాలకే నీరుపోవడానికి కలవట్లు లేక రోడ్డుకు ఇరుపక్కల చెరువులుగా తయారై వ్యవసాయంపై ఆధారపడే రైతులు నష్టపోతున్నారని చెప్పారు. అభివృద్ధి అని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఈ రోడ్డులను చూస్తుంటేనే అర్థమవుతుందన్నారు. గతంలో ఈరోడ్డు కోటీ యాభై లక్షల నిధులు మంజూరైనా ఇంకా ఏడున్నర కోట్లు జీఎంఆర్ నిధులతో ఖర్చుపెట్టి డబుల్ రోడ్డు వేస్తానని వాగ్దానం చేయడం జరిగిందని, ఇప్పటివరకు రోడ్డును వేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. వెంటనే రోడ్డు వేయాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. లేదంటే ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఉప సర్పంచ్ పలుగు

కల్వట్లు లేక కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

గోవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షులు చింతల యాదగిరి మాట్లాడుతూ కానుకుంట పరిధిలోని సుమారు ఐదు గ్రామాలు ఉంటాయని వాటికి రాకపోకలు నిత్యం ఈ రహదారి గుండానే జరుగుతాయని రోడ్డు గుంతలో పడి చాలామంది మృతి చెంది కుటుంబాలు వీధినపడ్డాయని, మరి కొంతమంది క్షత గాత్రులుగా మిగిలిపోయారని, ఎమ్మెల్యేకు మా సర్కిల్లోని గ్రామాలను పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో బిజెపి గుమ్మడిదల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, రాఘవ రెడ్డి, యువమోర్చా అధ్యక్షులు అంజిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, రామిరెడ్డి, భాస్కర్ గౌడ్, రామ్‌రెడ్డి, ప్రశాంత్, శ్రీనివాస్‌యాదవ్, బూత్ అధ్యక్షులు యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, బాల్ రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, రాంబాబు, భూపాల్‌రెడ్డి, యాదిరెడ్డి, వీరారెడ్డి, జగన్‌గౌడ్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

రాజకీయంలో ముదిరాజ్‌లకు ప్రాధాన్యం కల్పించాలి

ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి సత్యంముదిరాజ్

జహీరాబాద్, జులై 23, ప్రభాతవార్త: రాష్ట్రంలో 50 లక్షల జనాభా ఉన్న ముదిరాజ్‌లకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించాలని ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి సత్యం ముదిరాజన అన్నారు. ఆదివారం పట్టణంలోని శాంతినగర్‌లో గల ముదిరాజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సత్యంముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజ్‌లు కేవలం ఒక ఎమ్మెల్యే, ఒక ఎమ్మెల్సీ మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారని, అధిక జనాభా గల ముదిరాజ్‌లకు ఒకొక్కటే సీటు కేటాయించడం సరికాదని, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపి స్థానాలు అధికంగా ముదిరాజ్‌లకు కేటాయించాలన్నారు. జిల్లాలో పటాన్‌చెరు, సంగారెడ్డి నియోజకవర్గాలను ముదిరాజ్‌లకు కేటాయించాలన్నారు. ఉమ్మడి జిల్లాలో ముదిరాజ్

మాట్లాడుతున్న సత్యం ముదిరాజ్

లకు ఒక ఎంపి, రెండు ఎమ్మెల్యే సీట్లను కేటాయించాలన్నారు.

ముదిరాజ్‌లను బిసి డి నుంచి బిసి ఏలోకి మార్చాలని, అప్పుడే ముదిరాజ్‌లు ఆర్థి కంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో అశోక్ ముదిరాజ్, చంగల్ రాజశేఖర్, మధుసూదన్ బిచ్చన్న, ప్రభాకర్, రవి, అర్జున్, లింగమయ్య, నరేష్, పద్మమ్మ, ప్రవీణ్, సిద్దప్ప, విఠల్, కృష్ణ, శ్రీనివాస్, విఠల్‌సాయి, జగ్గు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

చక్కర కర్మాగారాన్ని కాపాడుకునే వరకు పోరాటం

రైతు సంఘం నాయకులు

జహీరాబాద్, జూలై 23, ప్రభాతవార్త : రైతుల గుండెకాయ అయిన చక్కర కర్మాగారాన్ని కాపడుకునే వరకు తమ పోరాటం ఆగదని రైతు సంఘం నాయకులు సూచించారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రైతు నాయకులు కొండల్‌రెడ్డి, పి నరసింహారెడ్డి, గుండారెడ్డిలు మాట్లాడుతూ ట్రెడెంట్ చక్కర కర్మాగార యాజమాన్యం గత 4 సంవత్సరాల నుంచి రైతులకు చెరుకు బిల్లులు సరైన సమయంలో అందించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు అందించాల్సిన చెరుకుబిల్లులను అందించడంలో విఫలమవుతున్న అధికార బిఆర్ఎస్ నాయకులు రైతులను మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని విమర్శించారు. గత నాలుగు సంవత్సరాలుగా కర్మాగార భూమి,యంత్రాలను కొంతకొంత మేర అమ్ముకుంటుపోతున్నా పాలకులుకు పట్టకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. కార్మికుల క్వార్టర్లతో సహా ఖాళీ స్థలాలను యాజమాన్యం పాట్లుగా మార్చి అమ్ముకుంటున్నా రైతులకు బకాయి బిల్లులు చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కర్మాగార యాజమాన్యానికి అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కొమ్ముకాయడం ఇకనైనా మానుకుని రైతుల పక్షాన పోరాడాలని హితువు పలికారు. కర్మాగార యాజమాన్యం, అధికార పార్టీ నాయకులు వెంటనే స్పందించి రైతుల బకాయి బిల్లులను, కార్మికుల జీతాలను వెంటనే చెల్లించేలా చూడాలని, లేకుంటే ఆందోళన బాట పట్టక తప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు నాయకులు లక్ష్మణ్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, న్యావాది గోపాల్, నల్ల నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పాట్ అడ్మిషన్లకు ఖేడ్ పాలిటెక్నిక్ కాలేజీలో దరఖాస్తుల ఆహ్వానం

నారాయణఖేడ్, జూలై 23 ప్రభాతవార్త: నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆయా కోర్సలకు సంబంధించి మిగిలిన సీట్లకు స్పాట్ ఆడ్మిషన్ల కోరకు ఈనెల 25 నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మల్లయ్య మాట్లాడుతూ ఈ అడ్మిషన్ల కార్యక్రమం ఈనెల 28వ తేది వరకు కొనసాగుతుందని ఆయన అన్నారు. నారాయణఖేడ్ ప్రాంత విద్యార్థులు ఇతర విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మిగతా వివరాలకు కళాశాల పనివేళాల్లో సంప్రదించాలని కోరారు.

మణిపూర్ సంఘటనకు నిరసనగా ర్యాలీ

కంగ్టిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కంగ్టి, జూలై 23, ప్రభాతవార్త: మణిపూర్‌లో జరిగిన సంఘటనను నిరసిస్తూ ఆదివారం కంగ్టిలో నిరసన ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. కంగ్టిలోని సుభాష్‌చంద్రబోస్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేస్తూ బాధితులు వెంటనే కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్ ఏసప్ప, అపోస్తులు పాస్టర్ ఏసప్ప, విఠల్, హనుమంత్, మాజీ సర్పంచ్ నరసమ్మ, గుండమ్మ వీరమ్మ, చంద్రమ్మ, తుకారాం, లక్ష్మణ్, సుమంత్, సుధాకర, రాజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన తోటి మిత్రులు

శివ్వంపేట, జూలై 23 ప్రభాతవార్త: శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన దుబ్బ మహేష్ అనివార్య కారణాల వల్ల మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి అందరూ కలిసి రూ. 20 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు ఎల్కంటి వినోద్, పెంజర్ల మహేష్, యూ. మహేష్, చెల్లి ప్రశాంత్, చేకూరి గణేష్, కరణం సంతోష్ తదితరులు ఉన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని తన తోటి మిత్రులు చనిపోవడంతో బాధిత కుటుంబాన్ని ఆదుకోవడం పట్ల గ్రామస్థులు అభినందించారు.

బ్రహ్మణ దంపతులకు వస్త్రధానం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం బాధ్యులు

పట్టణంలో అధిక శ్రావణ మాస పూజలు

-బ్రాహ్మణులకు ఆర్యవైశ్యుల వస్త్రదానం

జహీరాబాద్, జూలై 23, ప్రభాతవార్త: అధిక శ్రావణ మాసాన్ని పురష్కరించుకుని ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, బ్రాహ్మణ దంపతులకు వస్త్రాల వితరణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమంలో భాగంగా గోమాతకు వాయనం కార్యక్రమాన్ని నిర్వహించి గోమాతను దర్శించుకున్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణంలోని 33 మంది బ్రాహ్మణ దంపతులకు ఆర్యవైశ్యులు వస్త్రధానం చేశారు. కార్యక్రమం లో జహీరాబాద్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం రాజగోపాల్, కార్యదర్శి నామ రవికిరణ్, కోశాధికారి అల్లాడి కృష్ణ, మహిళా సంఘం అధ్యక్షురాలు మారం వార్ కల్పన, సంఘం సభ్యులు, మహిళామణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముఖాముఖి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రహదారుల సమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే

రామచంద్రాపురం, జులై 23, ప్రభాతవార్త: ఉస్మాన్ సాగర్ రహదారుల సమస్యలను త్వరగా పరిష్కారిస్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉస్మాన్‌సాగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజలతో ముఖాముఖి సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర రాజదాని హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న తెల్లాపూర్ మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధివైపు దూసుకుపోతోందని, ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర్‌రావు మున్సిపల్ అభివృద్ధికి ఇప్పటి వరకు రూ. 55 కోట్లు మంజూరు చేశారని అన్నారు. మున్సిపాలిటీలోని ప్రతి కాలనీలో మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. గోపన్‌పల్లి నుంచి ఉస్మాన్‌సాగర్, తెల్లాపూర్ నుంచి ఉస్మాన్‌సాగర్ వరకు గల ప్రధాన రహదారుల పునరుద్ధరణ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితసోమరెడ్డి, వైస్ చైర్మన్ రాములుగౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు లచ్చిరామ్ నాయక్, చిట్టి ఉమేష్, శ్రీశైలం, కొల్లూరు సిఐ సంయ్, నైబర్ హుడ్ అసోసి యేషన్ అధ్యక్షులు రమణ, కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సౌందర్య లహరి పారాయణంలో పాల్గొన్న కార్పొరేటర్

రామచంద్రాపురం, జూలై 23, ప్రభాతవార్త: భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి బస్‌స్టాప్‌దగ్గర ఆదివారం శ్రీకార్యసిద్ధి పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో పరమహంస పరివ్రాజకాచార్యవర్య దత్త విజయానంద తీర్థస్వామిజి 20వ చాతురామ్రస్య వ్రత దీక్షా మహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సహస్ర సౌందర్య లహరి పారాయణంలో కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు. గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులతో సాగిన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన దాత చంద్రమౌళి, కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ రాజు, సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, సత్యవతి, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు సహకరించాలి: ఎస్ఐ

నాగల్‌గిద్ద, జూలై 23, ప్రభాతవార్త: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ విద్యా చరణ్‌రెడ్డి అన్నారు. ఠాణాలో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించాక తొలిసారి విలేకరులతో మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు విద్యుత్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్నారులను విద్యుత్ పరికరాలవైపు పోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కూలేదశలో ఉన్న ఇండ్లలో ఉండొద్దన్నారు. రౌండ్ ద క్లాక్‌గా శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు.

29న ఖేడ్‌లో క్రైస్తవ యూత్ సమావేశం

నారాయణఖేడ్, జూలై 23 ప్రభాతవార్త: పట్టణంలోని సియోను శిఖర ధ్యాన మందిరంలో ఈనెల 29వ తేదిన యూత్ సమావేశం నిర్వహించనున్నట్లు సియోను శిఖర ధ్యాన మందిర ఫాస్టర్ రెవ.రెండ్. పాస్టర్ పి. బాబురావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ధ్యాన మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దైవమార్త సేవకులు ఫాస్టర్ సుందర్‌పాల్ హైదరాబాద్ నుంచి రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశం శనివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థలం బైకెఎస్ బైపస్ రోడ్డు కాలనీలోగల సియోను శిఖర ధ్యాన మందిరంలో జరిగే సమావేశానికి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని క్రైస్తవులు, యూత్(యువకులు) అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చర్చి సంఘస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

రామాయంపేట,జూలై 23, ప్రభాతవార్త: మండల పరిధి కాట్రీయాల గ్రామానికి చెందిన సిద్దయ్య ఇటీవల మరణించగా ఈ విషయం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సర్పంచి శ్యామ్ ద్వారా తెలుసుకొని స్థానిక బిఆర్ఎస్ నాయకులతో 5 వేల ఆర్థిక సహాయాన్ని పంపగా ఆదివారం వారు బాధిత కుటుంబసభ్యులకు అందించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి స్రవంతి రాజేందర్, గ్రామ బిఆర్ఎస్ ప్రసిడెంట్ మైలారం బసవయ్య, దంతేపల్లి మాజీ సర్పంచి నారాయణ, సీనియర్ నాయకులు మైలారం బిక్షపతి, వార్డు సభ్యులు చాకలి శ్యామ్, బిఆర్ఎస్ నాయకులు కొప్పుల అనుమండ్లు, దుర్గా నాయక్, మేర క్రిష్ణ, కట్యాల స్వామి, సత్యం, కాట్రీయాల రవి, చోటు తదితరులు పాల్గొన్నారు.

పాత టైర్లలో నిల్వఉన్న నీటిని తొలగిస్తున్న రజితవెంకన్న

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

హుస్నాబాద్ టౌన్, జూలై 23, ప్రభాతవార్త : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. ఆదివారం పట్టణంలోని 18వ వార్డు బుడగ జంగాల కాలనీలో మున్సిపల్ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు పది గంటల పది నిమిషాల కార్యక్రమం కౌన్సిలర్ మిర్యాల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తి గత శుభ్రతతోపాటు తమ పరిసరాలను సైతం శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో తమ ఇంటి పరిసర ప్రాంతాలతో ఉండే పాత్రలలో సైతం నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,పాత్రలలో నీరు ఎక్కువ రోజులు ఉంటే కలిగే అనర్థాలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనిత్రశ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండి అయూబ్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ జాలిగం శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్,శివకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరి తాళ్లతో పంచాయతీ కార్మికుల నిరసన

నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

అక్కన్నపేట, జూలై 23, ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని చేస్తున్న సమ్మె ఆదివారాన్ని 18వ రోజుకు చేరుకుంది. ఇన్నిరోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కార్మికులు మండిపడ్డారు.ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో ఉరి తాళ్లతో నిరసన తెలిపారు.

బిటి రోడ్డు మంజూరు చేయాలని ధర్నా

నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

అక్కన్నపేట, జూలై 23, ప్రభాతవార్త : మండలంలోని అంబర్‌నాయక్ తండాకు బిటీ రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రోజున బిజెపి గిరిజన మోర్చ మండల అధ్యక్షుడు బానోతు అనిల్‌నాయక్ డిమాండ్ చేశారు.తండాకు వెంటనే బిటి రోడ్డు మంజూరు చేయాలని ఆ గ్రామస్థులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు భూక్య వెంకటేష్‌నాయక్, చిన్ననాయక్, సంద్రూ, భాస్కర్, చిన్నానాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌యాదవ్

నియామకం పత్రాన్ని అందిస్తున్న శ్రీహరి యాదవ్ తదితరులు

బెజ్జంకి, జూలై 23, ప్రభాతవార్త: అఖిలభారత యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన దొంతరవేణి శ్రీనివాస్‌యాదవ్, జిల్లా కార్యదర్శిగా వడ్లూరి గ్రామానికి చెందిన అమ్ముల ఓదయ్య యాదవ్‌లను నియమించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్, జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య యాదవ్‌లు తెలిపారు. ఈ మేరకు అదివారం ఇరువురికి నియామకం పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల యాదవ సంఘం నాయకులు మ్యాకల శ్రీకాంత్ యాదవ్, రోడ్డ మల్లేశం యాదవ్, ప్రభాకర్ యాదవ్, రవి యాదవ్, అమ్ముల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా సిఎం కెసిఆర్

మాట్లాడుతున్న సాయిబాబా

గజ్వేల్ టౌన్, జూలై 23 (ప్రభాతవార్త): దివ్యాంగులకు అండగా సిఎం కెసిఆర్ ఉన్నారని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి బాబా పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగులకు రూ.వెయ్యి పెన్షన్ పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సిఎం కెసిఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు పేదలకు వరంలా మారిందని, రానున్న రోజుల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. వికలాంగుల సంక్షేమానికి సిఎం కెసిఆర్ ఆలోచించడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ సీనియర్ నాయకులు ముస్తఫా, కోనాపురం దినేష్, కలీల్, రాయగిరి స్వామి పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన అమానవీయం

చిన్నశంకరంపేట,జూలై 23, ప్రభాతవార్త:

మణిపూర్‌లో మహిళలపై అత్యాచారానికి పాల్పడి, నగ్నంగా ఊరేగించిన ఘటన అత్యంత అవమానవీయం అని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర సెక్రటరి బందెల సాయిలు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ మణిపూర్ ఘటన ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చని అన్నారు. ఇలాంటి ఘటనలు దేశంలో జరగడం బాధకరమన్నారు. గత రెండు నెలల నుంచి జరుగుతున్న అక్కడి ప్రభుత్వం ఎందుకు అదుపుచేయలేకపోతుందని మండిపడ్డారు. బిజెపి పాలనలో దళితులకు రక్షణ కరువైందని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని అన్నారు. మహిళలను నగ్నంగా తిప్పిన వ్యక్తులను ఉరితీయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు ముత్తిగల రాంచంద్రం పాల్గొన్నారు.

సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం

మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, జూలై 23 (ప్రభాతవార్త):

రాష్ట్రంలో సంక్షేమానికి స్వర్ణయుగంగా కెసిఆర్ పాలన కొనసాగుతుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగులకు ఇచ్చే పెన్షన్‌ను దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.వెయ్యి పెంచి వారికి మరింత ఆత్మస్థైర్యం కల్పించిన ఘనత సిఎం కెసిఆర్‌ది అన్నారు. సంక్షేమ హాస్టళ్ళలో మెరుగైన వసతులు కల్పిస్తూ డైట్ ఛార్జీల పెంపుతో విద్యార్థులకు మరింత నాణ్యమైన భోజన వసతి కలుగుతుందన్నారు. సిఎం కెసిఆర్ దళిత, బడుగు బలహీన పేద విద్యార్థుల పట్ల తనకున్న గొప్ప ప్రేమను చాటుకున్నారన్నారు. పేద వర్గాల పిల్లలు భవిష్యత్తులో ఉన్నత విద్యతో తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకునే దిశగా ప్రభుత్వం వారి కలల సాకారినికి అన్ని రకాల ప్రోత్సాహం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకులాలను పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేయడం, మరోవైపు సంక్షేమ

మాట్లాడుతున్న మాదాసు శ్రీనివాస్

హాస్టళ్ళలో సైతం మెరుగైన వసతులు కల్పించడంతో రాష్ట్రంలో పెద్దఎత్తున విద్యావకాశాలు ఏర్పడ్డాయని తెలిపారు. దాని ప్రతిఫలంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేద విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారన్నారు. దళిత, బిసి బంధు, మైనార్టీలకు రూ.లక్ష ఆర్థిక సహాయం లాంటి పథకాల ద్వారా రాష్ట్రంలో ఉన్న దళిత, మైనార్టీ వర్గాల ప్రజలకు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. తొమ్మిదేళ్ళ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా దూసుకుపోతుందన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్యాణ్‌కార్ నర్సింగరావు, శివకుమార్, ఎడ్ల బాబు, నర్సింలు, గాలెంక శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్

రాష్ట్ర నాయకత్వం ఆదేశాలు లేకుండా

జిల్లా కమిటీని రద్దు చేయడానికి లేదు

కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

సిద్దిపేట రూరల్, జూలై 23, ప్రభాతవార్త : మంత్రి తన్నీరు హరీష్‌రావు సిద్దిపేటలో కుమ్మరి కులస్తులకు చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం తమ కులాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తున్నారని కుమ్మర్ల సంఘం జిల్లా అధ్యక్షులు దరిపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. అదివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. సిద్దిపేట పట్టణంలో తనకు చెందిన ఓ ఫంక్షన్‌హాల్‌లో కుటుంబ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా కమిటీని రద్దు చేస్తున్నామని చెప్పడం సరికాదన్నారు. రాష్ట్ర నాయకత్వం నుంచి ఎలాంటి అదేశాలు లేకుండా జిల్లా కమిటీని రద్దు చేయడానికి అతను ఎవరని ప్రశ్నించారు. రాష్ట్ర నాయకత్వం తమ వెంటే ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ప్రకటించే వరకు కమిటీ ఇలాగే కొనసాగుతుందన్నారు. సిద్దిపేటలో కుమ్మరి సంఘానికి రెండుఎకరాల స్థలం, పలు గ్రామాల్లో సంఘం భవనాల నిర్మాణాలకు స్థలం కేటాయించడంతోపాటు నిధులు మంజూరు చేసిన ఘనత మంత్రి హరీష్‌రావుకే దక్కుతుందన్నారు.కుమ్మర్లకు మంత్రి హరీష్‌రావు చేస్తున్న సేవలను తట్టుకోలేక ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతన్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నర్సింలు, వరుకోలు శ్రీనివాస్, నెల్లుట్ల విజయ్, రవీందర్, తిరుపతి, భూమయ్య పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

గజ్వేల్, జూలై 23 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 1991-93 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక ప్రజ్ఞా గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు గత అనుభూతులను గుర్తుచేసుకొని సంతోషంగా గడిపారు. వారికి చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లయన్స్‌క్లబ్ గజ్వేల్ రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ, సుధాకర్, గోపాల్‌రావు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బొర్రగూడెం పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహకంగా కరాటే డ్రెస్‌లను లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించాలి : సర్పంచ్

డ్రై డే సందర్భంగా నిల్వ నీటిని పారబోస్తున్న దృశ్యం

కొల్చారం, జూలై 23 ప్రభాతవార్త: వర్షాకాలం నేపథ్యంలో పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కొల్చారం గ్రామ సర్పంచి కరెంటు ఉమా రాజాగౌడ్ అన్నారు. ఆదివారం ఆమె గ్రామంలోని చాకలి, మంగళి వాడల్లో డ్రై డే సందర్భంగా పర్యటించి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ తమ ఇళ్లలో త్రాగు నీటిని నిల్వ ఉంచుకోరాదని, గోరువెచ్చని నీటిని త్రాగాలని సూచించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత పాటించాలని, లేకుంటే డెంగ్యు, మలేరియా వంటి జ్వరాలు విజృంభించే అవకాశాలుంటాయన్నారు. అందుకోసం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే గ్రామంలో దోమల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యనరకమంలో కారోబార్ వడ్ల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన జెడ్పీటీసీ మహేష్‌గుప్త

శివ్వంపేట, జూలై 23 ప్రభాతవార్త: మండలంలోని బాధిత కుటుంబాలకు ఆదివారం జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త ఆర్థిక సహాయం అందజేశారు. శివ్వంపేటకు చెందిన ఎండి.నజీరోద్దీన్ అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి 5 వేల రూపాలయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా చిన్నగొట్టిముక్కుల గ్రామంలో మృతి చెందిన గుమ్మడి బాబు కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి నెలకు సరిపడు నిత్యావసర సరుకులు అందజేశారు. ఇదిలా ఉండగా మగ్దూంపూర్ గ్రామంలో కాకబోయిన పెద్ద మల్లయ్య, సోము శ్రీనివాస్, కాకబోయిన చిన్న మల్లేశం, షాబోద్దీన్, షేక్ హైమద్‌ల కుటుంబాలను పరామర్శించి 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కాగా వారికి నెలకు సరిపడు నిత్యావసర సురుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పత్రా శ్రీనివాస్‌గౌడ్, సోము అశోక్, సీనియర్ నాయకులు పిట్ల సత్యనారాయణ, ఉప సర్పంచి పద్మ వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు నజీరోద్దీన్, వార్డు సభ్యులు పోచాగౌడ్, కొండల్, షేక్ అలీ, ఖదీర్ తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న చిప్పల యాదగిరి

మణిపూర్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని రాజీనామా చేయాలి

గజ్వేల్ టౌన్, జూలై 23 (ప్రభాతవార్త): మూడు నెలల క్రితం మణిపూర్ రాష్ట్రంలో మెయితీ జాతి దురహంకార హంతక మూకలు యథేచ్ఛగా కుకీ ప్రజలపై హత్యాకాండ, అత్యాచారాలు చేస్తున్నారో వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చిప్పల యాదగిరి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన సంఘటనకు బాధ్యత వహించి ప్రధాని నరేంద్రమోడి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కుకీ జాతిని పూర్తిగా నిర్మూలించేందుకు వారిని హింసాకాండతో భయభ్రాంతులకు గురిచేసి పూర్తి బానిసలుగా బందీలుగా మార్చుకునే లక్ష్యంతో సాగుతున్న హింసకాండ అన్నారు. రెండు నెలలుగా ఆ ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలు నిలిపివేసిన కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యం అల్లర్లను నియంత్రించడంకాదు, ఘోర హత్యాకాండను, కుకీ మహిళలపై సాగుతున్న అత్యాచారాలను లోకానికి తెలియకుండా దాచిపెట్టడం, ఇద్దరు కుకీ మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ సభ్య సమాజంలో తలదించుకునే పని చేశారని, అలాంటి వారిని ఉరితీయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారం కోసం దేశంలో హింస, ఘర్షణ, కులం, మతం, ప్రాంతం అంశాలను ప్రోత్సహించి ప్రజల మధ్య చిచ్చుపెట్టి మెజార్టీ ప్రజల హిందుత్వ వాదమే వారి ఎజెండాగా మెజార్టీ ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు.కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి, అభినవ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బైరం శివకుమార్, హంస జిల్లా అధ్యక్షుడు కొడకండ్ల నర్సింలు, సాహసం జిల్లా అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై దమ్ము చక్రాల ట్రాక్టర్లు

మదూర్-సంగాయపల్లి రహదారిపై కనిపించిన దృశ్యం

చిన్నశంకరంపేట, జూల 23, ప్రభాతవార్త: దమ్ము చక్రాల తాకిడికి కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పర్చిన రోడ్లు చిద్రమవుతున్నాయి. వేసిన రహదారులు మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి. కేవలం రైతులకు అవగాహన లేక రోజూ పోలాలకు దమ్ము చక్రాలు తగిలించుకొని ట్రాక్టర్‌పై వెళ్తుండటంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. అధికారులు అటు రైతులకు, అవగాహన కల్పించకపోవడంతో పాటు పూర్తి స్థాయి చర్యలు చేపట్టకపోతే రోడ్లు ధ్వంసం అయి గోతులమయంగా మారుతాయి. ఇనుప చక్రాలను అమర్చి రోజూ రైతులు తారు,సిమెంట్ రోడ్ల మిదుగా పోలాలకు వెళ్తుంటారు. దీంతో రోడ్లపై గీతలు పడటంతోపాటు గుంతలు ఏర్పడి ధ్వంసం అవుతున్నాయి. ప్రధానంగా గవ్వలపల్లి నుండి ఖాజాపూర్ వెళ్లె రోడ్డు, మాందాపూర్, గజగట్లపల్లి తదితర రహదారులపై ఇదే పరిస్థితి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ఇప్పటికైన ఆర్‌అండ్‌బి అధికారులు రైతు లకు అవగాహన కల్పించి, దమ్ము చక్రాల ట్రాక్టర్లు రోడ్లపై తిరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు. తాజాగా మదూర్-సంగాయపల్లి రహదారిపై కేజీవిల్ ట్రాక్టర్‌ను నడి రోడ్డుపై నడింపించుకుంటూ నన్నేవరూ.... ఆపలేరు అనుకుంటూ వెళ్తున్నాడు ట్రాక్టర్ డ్రైవర్.

కాంస్య పతకం సాధించిన క్రీడాకారునికి సన్మానం

కందుకూరు, జులై 23, ప్రభాతవార్త: జాతీయస్థాయిలో జరిగిన క్రాష్ బౌ షూటంగ్‌లో కాంస్య పతకం సాధించిన మట్టిలో మాణిక్యం మాలగళ్ల మహేందర్ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని బాచుపల్లి సర్పంచ్ యాలాల శ్రీనివాస్ పేర్కొన్నారు. బాచుపల్లి గ్రామానికి చెందిన మహేందర్ ఈ నెల 19, 20 తేదీలలో అగ్రాలో జరిగిన క్రాష్ బౌ షూటింగ్ లో జాతీయ స్తాయిలో కాస్య పథకం సాదించారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న మహేం దర్‌ను సర్పంచ్ స్తానికులతో కలిసి ప్రత్యేకంగా సన్మానించిన అభినందించారు. ఈ సంర్భంగా శ్రీనివాస్ మాట్లా డుతు లక్ష్యాన్ని నిర్దేశిం చుకుని పట్లుదలతో సాదనచేస్తు ముందుకు సాగితే విజయం తనం తట తానే వరిస్తుందన్నారు. జాతీయ స్తాయిలో క్రాష్ బౌ షూటిం గ్‌లో కాస్య సథకం సాదించిన మహేందర్ ఎన్నో ఒడిదుడుకులను అదికమిస్తు పట్టుదలతో సాదనచేసి సాదించిన విజయం యువతకు స్ఫూర్తి దాయకమని ఇదే సూర్తితో ఇతను మరెన్నో విజయాలు సాదించాల న్నారు. ఈపథకం సాదించడమే కాకుండా ప్రపంచస్థాయి పోటీలు అస్ట్రేలియాదేశంలో జరుగనున్నాయన్నారు. అక్కడ జ రిగే ఈ పోటీలకు అర్హత సాదించ డం అభినందనీయమని అక్కడ మరిన్ని పతకాన్ని సాదించి కన్నవారి కలలను దేశ ప్రతిష్టను ఇనుమ డింప చేయాలని అకాంక్షించారు. ఈ సందర్భంగా చిరుకానుకగా రూ 10 నగదు పురస్కారాన్ని అందజే శారు. ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ కె ప్రెమలత బాలరెడ్డి, శేఖర్‌గుప్త, యన్ రమే ష్, కెమహేందర్‌గౌడ్, నర్సింహ్మ, వెంకటయ్య, జంగయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నేడే కందుకూరు మండల సర్వసభ్య సమావేశం

కందుకూరు, జులై 23, ప్రభాతవార్త: కందకూరు మండల సర్వసభ్య సమావేశం జులై 24 వతేదీ సోమవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఎంపిడిఓ వెంకట్‌రాములు తెలిపారు. ఎంపిపి మం దజ్యోతి అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగే ఈ సమావేశానికి మండల పరిదిలోని సమస్త గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ సమావేశాన్ని హజరయ్యే అధికారులు తమ శాఖలకు సంబం దించిన సవివరమైన సమాచారంతో సకాలంలో హజరుకావాలని ఎంపిడిఓ సూచించారు.

హైదరాబాద్‌కు తరలివెళ్తున్న టిపిటిఎఫ్ నాయకులు

హైదరాబాద్ తరలివెళ్లిన టిపిటిఎఫ్ బృందం

గజ్వేల్, జూలై 23 (ప్రభాతవార్త): సిపిఎస్ రద్దు కోసం హైద్రాబాద్‌లో జాయింట్ ఫోరం ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీం ఆధ్వర్యంలో సుందయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర సదస్సుకు ఆదివారం టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ బృందం తరలివెళ్ళారు. ఈ సందర్భంగా జోన్ కన్వీనర్ సుంచు నరేందర్ మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం, ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవన భద్రతకు గొడ్డలిపెట్టు అని అన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సదస్సుకు తరలివెళ్ళిన వారిలో జగదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు నేతి శంకర్, ప్రధాన కార్యదర్శి సత్తయ్య, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళ నాగరాజు, మర్కుక్ మండల బాధ్యులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎల్లయ్య, దమ్మని మల్లయ్య, ఉపాధ్యాయులు మీనయ్య, నాగస్వామి, నర్సింలు, భజన్‌లాల్, లక్ష్మయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచడం పట్ల హర్షం

మాట్లాడుతున్న డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

గజ్వేల్ టౌన్, జులై 23 (ప్రభాతవార్త): హాస్టల్ విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచి సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థుల పట్ల వారి సమస్యలు తెలుసుకొని డైట్ ఛార్జీలు పెంచడం హర్షించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. రోజురోజు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హేర్ కటింగ్ ఛార్జీలు ఏమాత్రం సరిపోవడంలేదని, హాస్టల్‌లో చదువుకునే విద్యార్థులను అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా బిఎంఎస్ : శ్రీశైలం

బిఎంఎస్ జెండా ఎగురవేస్తున్న శ్రీశైలం, సల్ల శ్రీనివాస్

గజ్వేల్, జూలై 23 (ప్రభాతవార్త): కార్మికులకు ఎల్లవేళలా భారతీయ మజ్దూర్ సంఘ్ అండగా ఉంటుందని రాణే పరిశ్రమ బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీశైలం, కార్యనిర్వాహక అధ్యక్షుడు సల్ల శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమ ఆవరణలో బిఎంఎస్ 68వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1955 జులై 23న మధ్యప్రదేశ్‌లోని భూపాల్ నగరంలో ఆవిర్భవించిన బిఎంఎస్ యూనియన్ నేటికి 68 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. కార్మికుల పక్షాన పోరాటం చేసి అనేక విజయాలను సాధించిందని పేర్కొన్నారు. అనంతరం బిఎంఎస్ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు ఎస్‌కె.నజీర్, బి.రాములు, యాదగిరి, పర్శరాం, దేవయ్య, భాస్కర్, మల్లయ్య, రంగయ్య, ఇమామొద్దీన్ పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల స్వీకరణ

పెద్దశంకరంపేట, జూలై 23 ప్రభాతవార్త: ఉపాధిహామీ పథకంలో భాగంగా పండ్ల తోటల పెంపకానికి అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఈజీఎస్ ఏపీవో సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదెకరాల లోపు భూమి ఉండి, జాబ్ కార్డు ఉన్న ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్నకారు రైతులు ఆయా గ్రామాల్లోని ఈజీఎస్ సిబ్బందితో పాటు గ్రామ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం పండ్ల తోటల పెంపకానికి ప్రత్యేకంగా ప్రోత్సాహకాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

మిర్జాపల్లిలో శ్రీకాంత్ గౌడ్ ఇంటిని పరిశీలిస్తున్న ఎస్ఐ సుభాష్‌గౌడ్

తాళం వేసిన ఇంట్లో చోరీ

చిన్నశంకరంపేట, జూలై 23, ప్రభాతవార్త: తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడిన సంఘటన మండల పరిధి మిర్జాపల్లిలో ఆదివారం జరిగింది. ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన శ్రీకాంత్‌గౌడ్ రెండు రోజుల క్రితం కుటుంబసభ్యులతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లాడు. శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ఇంటికి వేసిన తాళం పగులగొట్టి ఇంట్లో దాచిన అరతులం బంగారం, 20 తులాల వెండి పట్టీలను ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఇంటి తాళం పగులకొట్టి దోపిడి చేసేందు